కుడా చైర్మన్ కు శుభాకాంక్షలు

అక్షర దర్బార్, పరకాల : కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి 55వ జన్మదినోత్సవ సందర్భంగా పరకాల, నడికూడ మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు పరకాల కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆముదాల పెళ్లి మల్లేశం గౌడ్, నడికూడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

అక్షర దర్బార్, కేసముద్రం : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తహసీల్దార్ దామోదర్, ఎస్ఐ మురళీధర్ రాజ్ అన్నారు. కేసముద్రం స్టేషన్ సరస్వతి జ్యువెలర్స్ ఆధ్వర్యంలో 500 మట్టి వినాయక విగ్రహాలను తహసీల్దార్, ఎస్ఐ చేతుల మీదుగా శుక్రవారం ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్, ఎస్సై లు మాట్లాడుతూ మట్టి వినాయక విగ్రహాల వల్ల జల కాలుష్యం కాకుండా నివారించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో సరస్వతి జ్యువెలర్స్ యజమాని తంగెళ్లపల్లి భాస్కర్, తంగెళ్లపల్లి నందయ్య, వోలం చంద్రశేఖర్, తవిడిశెట్టి లక్ష్మయ్య, బెజ్జం ప్రేమ్ కుమార్, చింతా కరుణాకర్, సామల నర్సయ్య, వెంకటేశ్వర్లు, రాపోలు శంకరయ్య, నల్ల కిరణ్, జక్కుల కొమురయ్య, బేతు సుధాకర్ పాల్గొన్నారు.

సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఇన్ చార్జికి వీడ్కోలు

అక్షర దర్బార్, భూపాలపల్లి : సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఇంచార్జి ఏడీగా విధులు నిర్వహించిన దేవరాజుకు శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. నేటితో దేవరాజు పదవీ కాలం ముగిసిందని, నూతన ఎడి గా కుసుమ కుమారి సోమవారం నుండి విధులకు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా సిబ్బంది బదిలీపై వెళ్లిన దేవరాజుకు శాలువాలు పుష్పగుచ్ఛాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది గణేష్, సరేయర్లు ప్రభాకర్, రాజా రమేష్, తిరుపతి, నిరంజన్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నవారు.

జిల్లా ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు

భూపాల్‌పల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

అక్షర దర్బార్, భూపాలపల్లి: జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నవరాత్రి ఉత్సవాలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. భక్తులు సలహాలు, సూచనలు పాటించాలని ఆయన సూచించారు. జిల్లా అభివృద్ధిలో రోల్ మోడల్ గా నిలవాలని అన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని ఆయన ఆకాంక్షించారు.

విధుల్లో అలసత్వం వస్తే కఠిన చర్యలు

జిల్లా పంచాయతీ అధికారి రాంరెడ్డి

దుగ్గొండి, అక్షర దర్బార్ : విధుల్లో అలసత్వం వస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా పంచాయతీ అధికారి రాంరెడ్డి హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని నారాయణ తండా గ్రామంలో జిల్లా పంచాయతీ అధికారి రాంరెడ్డి స్థానిక అధికారులతో కలిసి గ్రామంలోని శానిటేషన్ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డీపీఓ మాట్లాడుతూ శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు , సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న సందర్భంలో నీరు వేడి చేసి చల్లార్చిన తర్వాతనే తాగాలని ప్రజలకు సూచనలు జారీ చేశారు. గ్రామంలోని శానిటేషన్ పనులు పూర్తిస్థాయిలో చేయించాలని పంచాయతీ కార్యదర్శి శశిధర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎల్.అరుంధతి, మండల పంచాయతీ అధికారి శ్రీధర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి శశిధర్, పంచాయతీ సిబ్బంది అంగన్వాడీ ఆశ, కార్యకర్తలు పాల్గొన్నారు.

కూలిపోయిన కల్వర్టును నిర్మించాలి

సీపీఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బొల్లం అశోక్

అక్షర దర్బార్, తొర్రూరు: మున్సిపాలిటీ నాల్గవ వార్డులో కూలిపోయిన కల్వర్టును తక్షణమే నిర్మించాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బొల్లం అశోక్ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని నాల్గవ వార్డులో సైడ్ డ్రైనేజీపై కూలిన కల్వర్టును సీపీఎం పార్టీ తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించారు. అనంతరం సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు బొల్లం అశోక్, మండల కార్యదర్శి ఎండీ.యాకుబ్ లు మాట్లాడుతూ.... తొర్రూరు పట్టణం మున్సిపాలిటీగా అభివృద్ధి అయినా కూడా మౌలిక వసతులు, సౌకర్యాలు మాత్రం అంతంత మాత్రంగానే ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తొర్రూరు మెయిన్ రోడ్డు తర్వాత రద్దీగా ఉండే రోడ్డు, నిత్యం పట్టణంలో ఉన్నటువంటి స్కూల్ బస్సులు, ఆటోలు, అదేవిధంగా ప్రతి మంగళవారం పశువుల సంతకు వచ్చే వాహనాలు నడుస్తున్న ఈ రోడ్డును అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే స్థానిక ఎమ్మెల్యే స్పందించి కూలిన డ్రైనేజీ, కల్వర్టును పునర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం టౌన్ కార్యదర్శి జమ్ము ల శ్రీను, బొల్లం మమత, పస్తం భాస్కర్, శ్రీను, వెంకన్న, లింగయ్య, యాదగిరి, ఊర్మిళ, సుశీల తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు పోలీసుల అండ

విపత్తు సమయాల్లో యువత ముందుకు రావాలి

ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

అక్షర దర్బార్/ కేసముద్రం : విపత్తు సమయాల్లో యువత ముందుకు రావాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్ పిలుపునిచ్చారు.ఇటీవల ముంచెత్తిన వరదలలో ముంపుకు గురై దీనస్థితిలో ఉన్న కేసముద్రం పోలీస్ స్టేషన్ పరిధిలో గల 125 కుటుంబాలకు నిత్యవసర వస్తువులను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కేసముద్రం ఇంటికన్నే మధ్య రైల్వే ట్రాక్ వరదలతో కొట్టుకుపోయి రైలు స్టేషన్ లో నిలిచిపోయి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న సమయంలో రూరల్ సీఐ సరవయ్య,ఎస్.ఐ మురళీధర్ మరియు కేసముద్రం పోలీస్ స్టేషన్ సిబ్బంది బాధితులకు అండగా ఉండి ధైర్యసహసలతో ముంపుకు గురైన ప్రజలను కాపాడినందుకు వారిని అభినందించారు. అంతే కాకుండా బాధితులను వరదల సమయంలో కాపాడటానికి పోలీస్ వారికీ సహాయంగా ముందుకు వచ్చిన యువత ను పిలిచి మెచ్చుకొని సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ తిరుపతి రావు, కురవి ఎస్.ఐ సతీష్, రూరల్ ఎస్.ఐ దీపిక, సిబ్బంది పాల్గొన్నారు.

బ్రిడ్జి పనులను పరిశీలించిన చల్లా ధర్మారెడ్డి..

అక్షర దర్బార్, సంగెం: మండలంలోని నల్లబెల్లి,నార్లవాయి గ్రామాల శివారులో బ్రిడ్జి నిర్మాణ పనులు అసంపూర్తిగా ఉండడంతో ఇటీవలే కురిసిన వర్షాలకు ఆయా గ్రామాలకు గత పదిరోజులుగా ప్రయాణాలునిలిచిపోయాయి. విషయం గ్రామస్తులు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి దృష్టి తీసుకురాగా సదరు కాంట్రాక్టర్,సంబంధిత శాఖ అధికారులకు ప్రజల ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వెంటనే పనులు ప్రారంభించాలని మాజీ చల్లా ధర్మారెడ్డి సూచించడం జరిగింది.నేడు పనులు పునః ప్రారంభం కాగా శుక్రవారం సాయంత్రం మాజీ ఎమ్మెల్యే బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతన పనులు పూర్తిచేయాలనిఅన్నారు.అనంతరం సదరు అధికారులకు, కాంట్రాక్టర్లకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు జెడ్పీటీసీ గూడ సుదర్శన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పసునూరి సారంగపాణి, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు పెళ్లి పురుషోత్తం రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.